ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 198 | పేజీలు: 5 | వెల: రూ.3/- | ఆదివారం 25 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రతో చర్చలు

## సోమవారం ముంబయికి సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)

**తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు ముహూర్తం ఖరారైంది. సోమవారం ముంబయిలో చర్చలు జరగనున్నాయి. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం ముంబయి వెళ్లనున్నారు. తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొనున్నారు.**

### కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

మరోవైపు సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా పడింది. అదేరోజు ముంబయిలో మహారాష్ట్ర సీఎంతో రేవంత్‌రెడ్డి సమావేశం ఉన్నందున వాయిదా వేయాలని తెలంగాణ కోరింది. ఈ విజ్ఞప్తిపై స్పందించిన కేఆర్ఎంబీ సమావేశాన్ని వాయిదా వేశారు. సోమవారం జరగాల్సిన కృష్ణా బోర్డు సమావేశం మంగళవారానికి వాయిదా వేసింది.

### నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు

సాగునీటి ప్రాజెక్టులపై శుక్రవారం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశంలో భాగంగా తుమ్మిడిహెట్టిపై ప్రధానంగా చర్చించారు. 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించేందుకు అవసరమైన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చిన తర్వాత తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను సీఎం ఆదేశించారు.



గతంలో 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర అంగీకరించిందని, అయితే అంత తక్కువ ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఆశించినంత నీటిని తెచ్చుకొనే వీల్లేదని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు సిద్ధమవుతోంది. అందుకు అవసరమైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలని ఇప్పటికే అధికారులకు సూచించారు. మహారాష్ట్రతో చర్చల సందర్భంగా తెలంగాణ నీటి అవసరాలు, వాదనలను సమర్థవంతంగా వివరించనున్నారు.

### రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది

మరోవైపు రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన బీఆర్ఎస్ నేతలే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని, కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో పరిస్థితులు ఉన్నాయని, అయినా రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

"మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారు. సీకెంట్ ఫైల్స్ వాడకం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో సమస్యలు వచ్చాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో గేట్లు మూయవద్దని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. బ్యారేజీల గేట్లు మూయకుంటే పంపులు రన్ చేసే అవకాశమే లేదు. కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. బ్యారేజీ నిర్మాణానికి ఎంత కాంక్రీట్ అవసరమైందో, అంతే కాంక్రీట్ మరమ్మతులకు అవసరం" – ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి

ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు చేసే విషప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని మంత్రి పేర్కొన్నారు.



## రక్షణ రంగంలో భారత్‌ను అగ్రగామిగా చూడాలన్నదే
# నా ఆకాంక్ష
## సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా 'రక్షా ఎక్స్‌పో–2026'ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నగరంలోని తాజ్ ఫలక్‌నుమాలో నిర్వహించిన 'రక్షా ఎక్స్‌పో–2026' కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు రక్షణ రంగ నిపుణులు, సాయుధ దళాల అధికారులు, డిఫెన్స్ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాం. అంతర్జాతీయ వేదికపై రక్షా ఎక్స్‌పోను తీర్చిదిద్దాలన్నది నా ఆలోచన. హైదరాబాద్ ఒక వ్యూహాత్మక ప్రదేశంగా దేశంలో కీలకమైన స్థానంలో ఉంది. హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరం. సముద్రం లేకపోయినా నౌకాదళానికి రాష్ట్రం కీలకమైన సేవలు అందిస్తోంది. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా తీర్చిదిద్దాం. రక్షణ రంగంలో భారత్‌ను అగ్రగామిగా చూడాలన్నదే నా ఆకాంక్ష. రక్షణ సాంకేతిక ఎగుమతులు చేసే దేశంగా భారత్ ఎదగాలి. రక్షణ రంగ పరిశ్రమలకు తెలంగాణ అతిపెద్ద కేంద్రం కావాలని ఆకాంక్షించారు.

# కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

### అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు

### కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)



కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల ..మిగతా 3లో

# ట్యాంకర్ల ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు కఠిన చర్యలు



### నవంబర్ 1 నుంచి నిబంధనల ఉల్లంఘనకు రూ.5 వేల జరిమానా

### రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే ట్యాంకర్ రిజిస్ట్రేషన్ రద్దులి

### నీటి లీకేజీలు ఉన్న, మూతలు సరిగా లేని ట్యాంకర్లలో నీటి నింపుదల నిలిపివేతలి

### ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద పకడ్బందీ పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలులి

### ప్రతి నీటి బొట్టును సంరక్షించడమే లక్ష్యం: జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం)

నగరంలో తాగునీటి వృథాను అరికట్టేందుకు జలమండలి చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ముఖ్యంగా ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా సమయంలో జరుగుతున్న వృథాను నివారించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అక్టోబర్ 24న సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జలమండలి పరిధిలోని కొన్ని నీటి ట్యాంకర్లలో సామర్థ్యానికి మించి నీటిని నింపడం, మరికొన్ని ట్యాంకర్లకు మూతలు లేకపోవడం లేదా వాటిని సరిగా మూసివేయకపోవడం వల్ల రవాణా సమయంలో నీరు రహదారులపై వృథాగా పోతున్నట్లు జలమండలి ..మిగతా 2లో

### కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం

### మేడిగడ్డ వద్ద వృథాగా దిగువకు ప్రవహిస్తున్న నీటిని వినియోగంలోకి తీసుకురావాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మేడిగడ్డ, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం)

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవాలను ప్రజలకు వివరించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తీసుకురావాలనే డిమాండ్‌తో శనివారం మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద నీరు దిగువకు వృథాగా ప్రవహిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. మేడిగడ్డ వద్ద ఇప్పటికే సుమారు 751 టీఎంసీల నీటిని దిగువకు వదిలేశారని తెలిపారు. అందులో 200 టీఎంసీల నీటిని ఎత్తిపోసి వినియోగంలోకి తీసుకొచ్చినా హైదరాబాద్ తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు, రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం సీఎం మేడిగడ్డ వద్ద సుమారు 22 వేల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోందని, ఈ నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోసి ..మిగతా 2లో



పి.ప్రభాకర్ రెడ్డి- డి.ఎస్ఈ- జూరాల ప్రాజెక్టు ఎస్ఈ కార్యాలయం

# జూరాల ప్రాజెక్టు ఎస్ఈ కార్యాలయంలో రికార్డుల దగ్ధం.. కలకలం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గల జూరాల ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ (రాజు) కార్యాలయంలో రికార్డులు దగ్ధమైన ఘటన కలకలం రేపుతోంది. కార్యాలయంలో భద్రపరిచిన పాత రికార్డులను ఒక ఉద్యోగి కార్యాలయం బయట కాల్చివేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఈ కార్యలయం రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య డివిజన్ -1 బదిలీ పై వెళ్లారు. అతని స్థానంలో వచ్చిన దినేష్ అనే ఉద్యోగికి రికార్డులు అప్పజెప్పాల్సి ఉంది. అయితే జూరాల ప్రాజెక్టు నిర్మాణం నాటి నుంచి ఇప్పటివరకు సంబంధించిన అనేక ముఖ్యమైన పత్రాలను బదిలీపై వెళ్లిన ఉద్యోగి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా తగలబెట్టినట్లు సమాచారం. అందులో ఒరిజినల్ సంతకాలు ఉన్న పత్రాలు (ఆధారాలు/ఫైళ్లు) కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండ కార్యాలయంలో ఉన్న ప్రొజెక్టర్‌ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కార్యాలయాల మార్పులు, రికార్డుల తరలింపు సమయంలో కొన్ని పత్రాలు దెబ్బతిన్నప్పటికీ, ప్రాజెక్టు ప్రారంభం నుండి ఉన్న కీలక రికార్డులను ఎంతో భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ

# తెలంగాణ జర్నలిస్టులకు తీపి కబురు

### ఇళ్ల స్థలాల పంపిణీపై మంత్రి పొంగులేటి భరోసా

హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)




తెలంగాణలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు తీపి కబురు వచ్చింది. రాష్ట్రంలో ఏళ్ల తరబడి ఇళ్ల స్థలాల కోసం ఆశపడుతున్న మీడియా సమాజానికి ప్రభుత్వం భరోసా ఇచ్చింది. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇవాళ సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి, జర్నలిస్టులకు నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 సెప్టెంబర్ 8న రవీంద్రభారతిలో కార్యక్రమం నిర్వహించి సొసైటీకి భూమిని అప్పగించారు. కానీ సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల కారణంగా మళ్లీ సమస్యలు తలెత్తాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రులతో చర్చించి శాశ్వత పరిష్కారం కనుగొనాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# ట్యాంకర్ల ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

గుర్తించింది. దీనివల్ల విలువైన తాగునీరు వృథా కావడంతో పాటు రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్యాంకర్లలో నీటి నింపుదల, రవాణా సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను అమలు చేయాలని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల జనరల్ మేనేజర్లను ఆదేశించింది.




**నవంబర్ 1 నుంచి జరిమానాలు:**

ట్యాంకర్ల ద్వారా నీటి వృథాకు పాల్పడినట్లు గుర్తిస్తే 2026 నవంబర్ 1 నుంచి సంబంధిత ట్యాంకర్ యజమానికి రూ.5 వేల జరిమానా విధించనున్నారు. అదే ట్యాంకర్ రెండోసారి నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తిస్తే రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయనున్నారు.

నీటి లీకేజీలు ఉన్న ట్యాంకర్లను, మూతలు లేని లేదా సరిగా మూసివేయని ట్యాంకర్లను ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నింపుదలకు అనుమతించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నీరు వృథా కాకుండా ట్యాంకర్ యజమానులు, డ్రైవర్లు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఫిల్లింగ్ స్టేషన్లలో పర్యవేక్షణ:**

జలమండలి పరిధిలోని అన్ని ఫిల్లింగ్ స్టేషన్ల మేనేజర్లు, ఇన్‌చార్జ్‌లు ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ట్యాంకర్లలో నీటిని నింపే ముందు లీకేజీలు, మూతల పరిస్థితిని పరిశీలించాలని, లోపాలు గుర్తించినట్లయితే వాటిని సరిచేసే వరకు నీటి నింపుదలకు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఈ ఆదేశాల అమలును సంబంధిత డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు పర్యవేక్షించాలని సూచించారు. ట్యాంకర్ అసోసియేషన్లు సైతం తమ సభ్యులకు నిబంధనలపై అవగాహన కల్పించి, నీటి వృథా నివారణకు సహకరించాలని కోరారు.

**నీటి సంరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం:**

ప్రస్తుత నీటి వనరుల పరిస్థితుల దృష్ట్యా ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జలమండలి స్పష్టం చేసింది. ప్రజలకు సరఫరా చేసే తాగునీరు రవాణా సమయంలో వృథా కాకుండా చూడటం ట్యాంకర్ యజమానులు, డ్రైవర్ల బాధ్యత అని పేర్కొంది. నీటి పొదుపు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని, జారీ చేసిన మార్గదర్శకాలను సంబంధిత అధికారులు, ట్యాంకర్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని జలమండలి సూచించింది




సమావేశంలో మాట్లాడుతున్న పూలపల్లి వెంకటరమణ తోపాటు నిర్వహకులు... సమావేశానికి హాజరైన విద్యార్థులు..

## ప్రపంచ శాంతికి ఐక్యరాజ్యసమితి కీలక వేదిక

### యుద్ధాల నివారణ నుంచి మానవ హక్కుల పరిరక్షణ వరకు.. ఐరాస ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 24, (ప్రభాత ఉదయం)**

ప్రపంచ దేశాల మధ్య శాంతి, స్నేహసంబంధాలు, సహకారం పెంపొందించడంతో పాటు యుద్ధాలను నివారించి, మానవ హక్కులను పరిరక్షించడంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస) కీలక పాత్ర పోషిస్తోందని చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పూలపల్లి వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం, పేదరిక నిర్మూలన, విద్యా, వైద్య, సామాజిక అభివృద్ధికి ప్రపంచ దేశాలను సమన్వయం చేయడం ఐక్యరాజ్యసమితి ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మసీదుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఐరాస ప్రాముఖ్యతను వివరించారు. 1945 అక్టోబర్ 24న ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితిలో ప్రస్తుతం 193 సభ్య దేశాలు ఉన్నాయని డాక్టర్ వెంకటరమణ వివరించారు. న్యూయార్క్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచ శాంతి, భద్రత, ఆర్థికాభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తోందన్నారు. దేశాల మధ్య వివాదాలు యుద్ధాలకు దారితీయకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవడం ఐరాస ప్రధాన ఆశయమని పేర్కొన్నారు.

**ఆరు ప్రధాన విభాగాలతో ప్రపంచ సేవ**

ఐక్యరాజ్యసమితి సాధారణ సభ, భద్రతా మండలి, సచివాలయం, ధర్మకర్తృత్వ మండలి, ఆర్థిక సామాజిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం అనే ఆరు ప్రధాన అంగాల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని వివరించారు. భద్రతా మండలి అంతర్జాతీయ శాంతి, భద్రతకు సంబంధించిన అంశాలపై నిర్ణయాలు తీసుకుంటుందని, అంతర్జాతీయ న్యాయస్థానం దేశాల మధ్య న్యాయ వివాదాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యునెస్కో, యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ), అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ), పర్యావరణ కార్యక్రమం (యూఎన్‌ఈపీ) వంటి సంస్థలు విద్య, బాలల సంక్షేమం, ఆరోగ్యం, వ్యవసాయం, కార్మికుల హక్కులు, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి రంగాల్లో సేవలందిస్తున్నాయని వివరించారు. ప్రస్తుత ప్రపంచం ఆయుధ పోటీ, ఉగ్రవాదం, పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, మానవ హక్కుల ఉల్లంఘనలు, పేదరికం, నిరుద్యోగం, అంతర్జాతీయ వలసలు వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటోందని డాక్టర్ వెంకటరమణ అన్నారు. అగ్రదేశాల ఆధిపత్య ధోరణి, భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలకు ఉన్న వీటో అధికారం వంటి అంశాలు ఐరాస నిర్ణయాలపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను అధిగమించేందుకు ప్రపంచ దేశాలు పరస్పర విశ్వాసం, సమానత్వం, సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభిస్తే అంతర్జాతీయ నిర్ణయాల్లో దేశానికి మరింత ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి, అభివృద్ధి సాధనలో యువత కూడా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజని అధ్యక్షత వహించగా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుడు డాక్టర్ అంబేద్కర్, విద్యార్థులు, అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, వాణి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




## జూరాల ప్రాజెక్టు ఎస్ఈ కార్యాలయంలో రికార్డుల దగ్ధం.. కలకలం

మొదటి పేజీ తరువాయి...

ఘటనను గుర్తించిన కార్యాలయ ఉన్నతాధికారి సదరు ఉద్యోగికి మెమో జారీ చేశారు. అంతేకాకుండా, అతనిపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని జూరాల రాజు ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రస్తుతం జూరాల రాజు సెలవులో ఉండటంతో తదుపరి చట్టపరమైన, శాఖాపరమైన చర్యల ప్రక్రియ నిలిచిపోయినట్లు సమాచారం. కేవలం “పాత రికార్డులే కదా” అనే ఉద్దేశంతో ఉదాసీనంగా కాల్చేశారా? లేక ఏదైనా అక్రమాలను కప్పిపుచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా ఈ పనికి ఒడిగట్టారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తిస్థాయి విచారణ జరిపితేనే నిజానిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. గతంలో కూడా ఇదే జిల్లాలోని మానవపాడు తహసీల్దార్ కార్యాలయం, గద్వాల జిల్లా పంచాయతీ కార్యాలయంలో రికార్డులు దగ్ధమైన ఘటనలను ఈ సందర్భంగా స్థానికులు, ఉద్యోగులు గుర్తుచేసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అత్యంత కీలకమైన రికార్డుల భద్రతపై ఈ వరుస ఘటనలు తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. దీనిపై జూరాల డి.ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి వివరణ కోరగా రికార్డులు కాల్చింది వాస్తవేమని, అవి వేస్టేజ్ రికార్డులు అని, అయితే బదిలిపై వెళ్లిన రికార్డు అసిస్టెంట్ డ్యాకుమెంట్ ఫైల్స్ అప్పుజెప్పకుండా ఇలా కాల్చడం నేరమని, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదని, దీనిపై అతనికి మెమోలు జారీ చేసి, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తనపై షీ టీమ్స్ ఉక్కుపాదం!

### వారం రోజుల్లో 185 డెకాయ్ ఆపరేషన్లు.. 28 మంది పట్టివేత

### మానవ అక్రమ రవాణా కేసులో ఇద్దరు బాధితులకు విముక్తి.. ఐదుగురు నిందితుల అరెస్ట్

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 24, (ప్రభాత ఉదయం)**



సైబరాబాద్ మహిళ శిశు భద్రత విభాగం డీసీపీ సృజనా..

మహిళల భద్రతకు భంగం కలిగించే అసభ్య ప్రవర్తన, వేధింపులపై సైబరాబాద్ షీ టీమ్స్ నిఘా ముమ్మరం చేశాయి. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిని గుర్తించేందుకు వారం రోజుల్లో 185 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, 28 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మరోవైపు మహిళల నుంచి 11 ఫిర్యాదులు స్వీకరించగా, 39 మందిపై పెట్టీ కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మహిళా, శిశు భద్రత విభాగం డీసీపీ సృజన వెల్లడించారు. అక్టోబర్ 17 నుంచి 23 వరకు చేపట్టిన చర్యలను వివరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వ్యభిచార నిరోధక చట్టం పిటా కేసులో ఇద్దరు బాధితులను రక్షించి, ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలు, చిన్నారుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య వివాదాల పరిష్కారానికి ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, సీడీఈడబ్ల్యూ కేంద్రాల ద్వారా 17 కుటుంబాలను తిరిగి ఒక్కటి చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

**1,225 మందికి అవగాహన కార్యక్రమాలు**

మహిళలు, చిన్నారుల రక్షణతో పాటు సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సైబరాబాద్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో మొత్తం 1,225 మంది పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు, బాల్యవివాహాలు, వెంటపడుతూ వేధించడం (స్టాకింగ్), పిల్లలను బలవంతంగా యాచనలోకి దింపడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

**అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్లను ఆశ్రయించండి**

మహిళలు, చిన్నారులు వేధింపులకు గురైనప్పుడు లేదా ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత హెల్ప్‌లైన్లను సంప్రదించాలని అధికారులు సూచించారు. మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ అత్యవసర సహాయం 100,సైబర్ ఆర్థిక మోసాల ఫిర్యాదులకు 1930, పిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా చర్యలు కొనసాగిస్తున్నట్లు సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగం డీసీపీ తెలిపారు.



## బడంగ్‌పేట్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 ప్రభాత ఉదయం)**

బడంగ్‌పేట్‌లోని రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె. కిరణ్మయి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పాఠకులకు అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, గ్రంథాలయ నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రంథాలయానికి వచ్చిన పాఠకులతో ఆమె మాట్లాడి, ముఖ్యంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల సన్నద్ధత గురించి ఆరా తీశారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం, నిర్దిష్ట లక్ష్యంతో నిరంతరం సాధన చేయడం, అందుబాటులో ఉన్న పుస్తకాలు మరియు అధ్యయన సామగ్రిని సమర్థవంతంగా వినియోగించుకోవడం వంటి అంశాలపై పాఠకులకు సూచనలు చేశారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు క్రమశిక్షణతో చదువుతూ, ప్రస్తుత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, పునశ్చరణకు తగిన సమయం కేటాయించాలని సూచించారు.గ్రంథాలయాలు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించడంతో పాటు, వారి భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడే ముఖ్యమైన వేదికలని పేర్కొన్నారు.అనంతరం గ్రంథాలయంలో పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పుస్తకాల లభ్యత, అధ్యయన వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. పాఠకులకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.జి.వి. రాణి, గ్రంథాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పీఎం రాహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 2( ప్రభాత ఉదయం)**

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించి, ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పీఎం రాహత్ పథకం అమలుపై సమీక్షించారు. ఈ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదయ్యే రోడ్డు ప్రమాద కేసులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, బాధితుల వివరాల ధ్రువీకరణలో పోలీసులు తక్షణమే స్పందించాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ఆసుపత్రుల చికిత్స ఖర్చులకు సంబంధించిన క్లెయిమ్‌లను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించి, నిబంధనల ప్రకారం ఆమోదించాలని, ఆసుపత్రులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు చికిత్సలో జాప్యం జరగకుండా చూడాలన్నారు.నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారాన్ని నమోదు చేయడం, పథకం కింద క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పథకం అమలులో ఎదురయ్యే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, రహదారి భద్రతా లోపాలను సరిచేసి, అవసరమైన నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. రవాణా, పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్‌ఏఐ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రమాద బాధితులకు సత్వర వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లు, ఆసుపత్రులు, ట్రామా సెంటర్ల సేవలను సమీక్షించాలని, సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరమైన ప్రక్రియలను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా నమోదైన కేసులు, ఆమోదించిన క్లెయిమ్‌లు, పెండింగ్ కేసులపై సమగ్ర నివేదిక సమర్పించాలని, అన్ని శాఖలు నెలవారీ పురోగతి నివేదికలు అందజేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్ అండ్ బి, రవాణా శాఖలఅధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం

ప్రజలకు, రైతులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని వినియోగంలోకి తీసుకొస్తే మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని ఎత్తిపోసేందుకు ముందుకు రావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాలు, రైతుల సాగునీటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం డిమాండ్ చేసింది.ఈ పర్యటనలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద , కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరుకాని 54 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలు రద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24(ప్రభాత ఉదయం)**



రంగారెడ్డి జిల్లా పరిధిలో విధులకు హాజరుకాకుండా, షోకాజ్ నోటీసులకు స్పందించని 54 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను తక్షణమే రద్దు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి తెలిపారు.జిల్లాలో మొత్తం 281 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించగా, వారిలో 102 మంది విధులకు హాజరుకాకపోవడంతో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. నోటీసులకు స్పందించి 48 మంది తిరిగి విధుల్లో చేరగా, ఎలాంటి స్పందన ఇవ్వని మిగిలిన 54 మంది సర్వేయర్ల సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే పనుల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.రీ సర్వే పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సర్వేయర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని స్పష్టం చేశారు. విధులకు గైర్హాజరు కావడం, అధికారుల ఆదేశాలను పాటించకపోవడం వంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.విధులకు హాజరుకాని సర్వేయర్ల స్థానంలో కొత్త లైసెన్స్ సర్వేయర్లను నియమించి, రీ సర్వే పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన లైసెన్స్ సర్వేయర్లందరూ ఈ విషయాన్ని గమనించి, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.

# అనుమానాలకు తావిస్తోన్న ఉజ్వల పార్కుటెండరు వ్యవహారం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్24(ప్రభాత ఉదయం):**

నగరవాసులకు ఆహ్లాదాన్ని పంచే ఉజ్వల పార్కుటెండరు వ్యవహారం అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల ఈ పార్కు రెండేళ్ల లీజుగడువు ముగియడంతో పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. రెండేళ్లకోసారిబహిరంగ టెండరు ద్వారా లీజు ఇవ్వాల్సి ఉండగా పాతవారికే లీజుకు ఇవ్వడంగమనార్హం . పదెకరాల స్థలం , 30 రకాల అమ్యూజ్మెంట్ థీమ్లతో కూడిన ఉజ్వలపార్కును నెలకు కేవలం రూ.2.16 లక్షలకే ప్రభుత్వం కట్టబెడుతోంది.కరీంనగర్తోపాటు చుట్టుపక్కల పార్కులు, దర్శనీయ ప్రదేశాల్లో ఆన్లైన్ ద్వారాడిజిటల్ టికెట్లను విక్రయిస్తున్నారు. ఉజ్వల పార్కులో మాత్రం ఇప్పటికీ టికెట్లుచింపి ఇవ్వడం గమనార్హం . డిజిటల్ టికెటింగ్ ద్వారా రోజూ ఎన్ని టికెట్లుఅమ్ముడయ్యాయి? ఎంతమంది సందర్శకులు వచ్చారు అనే వివరాలు పక్కాగాఉంటాయి. చింపి ఇచ్చే టికెట్ల ద్వారా నిర్వాహకులు ఎంత చెబితే అంత. పార్కు లోకిఎంట్రీ టికెట్ పెద్దలకు రూ.50, చిన్న పిల్లలకు రూ.20, ఫొటోషూట్కి రూ.2 వేలుచెల్లించాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహన పార్కింగ్ రూ.20, కారుకి రూ.40 వరకువసూలు చేస్తున్నారు. నెలకు సరాసరి రూ.8 లక్షలకు పైగానే నిర్వాహకుల జేబుల్లోకివెళ్తున్నట్లు సమాచారం. టెండరులో పార్కు నిర్వహణ పొందింది ఓ సంస్థ అయితే.. టికెట్పై మరోసంస్థ పేరు ఉంది. యూపీఐ ద్వారా టికెట్ కొనుగోలు చేసినప్పుడు సంస్థఖాతాలోకి కాకుండా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలోకి డబ్బు జమకావడంకొసమెరుపు.టెండరు గడువు ముగిసిన తరువాత పార్కును సందర్శించిన అధికారుల కమిటీసందర్శకుల రుసుం వసూలు వివరాలు, పన్నులు, చట్టపరమైన బకాయిలచెల్లింపులకు సంబంధించిన ఎలాంటి రికార్డులను నిర్వహించడం లేదనిగుర్తించింది.కమిటీ పరిశీలనలో పార్కులో పిల్లలు ఆడుకునే అనేక థీమ్లు మరమ్మతుకుగురవడం , మరికొన్నింటికి తాళాలు కనిపించాయి. మ్యూజికల్ ఫౌంటెయిన్, బంగీజంప్ పని చేయడం లేదు. మరికొన్ని పాడైపోగా, మరుగుదొడ్లు ఉపయోగించలేనిస్థితిలో ఉన్నాయి.ఈ పార్కును రెండేళ్ల కిందట రూ.26.01 లక్షల వార్షిక ఫీజుతో టెండరుదక్కించుకోగా.. పది శాతం పెంపుతో రెండేళ్ల కాలానికి చెల్లించాల్సిన మొత్తంరూ.54.62 లక్షలు. టెండరు పూర్తయిన సమయానికి ఆ సంస్థ రూ.45 లక్షలుచెల్లించగా.. మరో రూ.9.62 లక్షలు ప్రభుత్వానికి బకాయి ఉంది.పార్కులోమొక్కలు,పచ్చదనంపెంచి ఆట వస్తువులు, ఆస్తుల నిర్వహణను మెరుగుపరచాలి. సూచికలు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలి.







మరుగుదొడ్లనుపునరుద్ధరించాలి.డిజిటల్ టికెటింగ్ సిస్టమ్ని ఏర్పాటు చేసి, వసూళ్లను పారదర్శకంగా రికార్డుచేయాలి. పన్నుల రశీదులను అందుబాటులో ఉంచాలిఈ వ్యవహారం పై జిల్లా రెవెన్యూ అధికారి జె.స్వామితో మాట్లాడగా.. పార్కు లీజుగడువు ముగిసినప్పటికీ కొన్ని నిబంధనలు, గతంలో నిర్వహించిన తీరును బట్టిటెండరును పొడిగించే వెసులుబాటు ఉంటుందన్నారు. గత సంస్థ కొంతక్రమశిక్షణతోనే వ్యవహరించడం , బకాయిలు చెల్లించడంతో పునరుద్ధరించాంఅన్నారు.

## గగన్ పహాడ్ సెక్షన్ పరిధిలో నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, అక్టోబరు 24 (ప్రభాత ఉదయం)**



గగన్ పహాడ్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో ఈ నెల 25న కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఏఈ పి హర్షవర్ధన్ ఓ ప్రకటన లో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11కేవీ ఆర్ సీ ఫీడర్ పరిధిలో కరెంటు సరఫరా ఉండదన్నారు. దీని కారణంగా ఆర్ సీ, బుద్వేల్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పరివార్ దాబా, ప్రెస్టేజ్, డైమండ్ కాంటా, సాయి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, బని రెడ్డి కాలనీ ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు. ఉదయం 11 గంటల నుంచి 11:30 గంటల వరకు మెట్రో మాల్ ఫీడర్ పరిధిలోని మెట్రో మాల్, గగన్ పహడ్ బస్తీ, ఎస్సీ కాలనీ, ఖయ్యాం వెంచర్, కరాచి బేకరీ, గోశాల ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలన్నారు.

## కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

**మొదటి పేజీ తరువాయి...**

వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల వనితా దామోదర్ రెడ్డి

**బుద్వేల్, అక్టోబరు 24 (ప్రభాత ఉదయం)**

బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా హైదర్ గూడ కు చెందిన మేకల వనితా దామోదర్ రెడ్డి నియమితులైనారు. ఈ మేరకు మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పడమటి మమతా రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మేకల వనితా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ లో సాధారణ కార్యకర్తగా చేరిన తాను, ఆ తర్వాత మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పనిచేశానన్నారు. పార్టీలో తన పనితీరు ను మెచ్చి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పడమటి మమతారెడ్డి తో పాటు పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి రంగారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడానికి తన శక్తి వంచన లేకుండ కృషి చేస్తానన్నారు.



మేకల వనితా దామోదర్ రెడ్డి

## ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలి

**బుద్వేల్, అక్టోబరు 24 (ప్రభాత ఉదయం)**

మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో ఉన్న పట్టభద్రులు తమ పేర్లను ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో ఓటరు గా నమోదు చేసుకోవాలని బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ కోరారు. గతంలో ఓటరు గా ఉన్న వారు కూడా తిరిగి తమ ఓటు ను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి సమాచారం కావాలన్నా 9948312244 నెంబరు కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.



పసుపుల సందీప్ ముదిరాజ్

# మహిళలు విద్యావంతులైతేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయి

## తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణలోనే తొలిసారిగా ఫరూక్‌నగర్‌లో ఉర్దూ భాషా అభ్యసన కార్యక్రమం**

**మార్చిలోగా ఫరూఖ్ నగర్ మండల్ లో 5,500 మందికి విద్య అందించే లక్ష్యాన్ని పూర్తి చేయాలి**

**కార్యక్రమానికి హాజరైన వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)**




మహిళా అక్షరాస్యతను పెంపొందించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్‌నగర్‌లో తెలంగాణలోనే తొలిసారిగా ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఉర్దూ భాషా అభ్యసన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు విద్యావంతులైతే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు చదువుపై ఆసక్తి పెంచుకొని అక్షరాస్యత సాధించాలని పిలుపునిచ్చారు. మార్చి నెలలోగా ఫరూక్ నగర్ మండల్ లో 5,500 మంది పురుషులు, మహిళలకు విద్య అందించాలనే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ విద్యను చేరువ చేయడంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.సెమినా మహిళా సేవా మండలి, ఆలియా సుల్తానా సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అనిత, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, ఫరూక్‌నగర్ తహసీల్దార్ నాగయ్య తదితరులు పాల్గొని ఉర్దూ అభ్యసన పుస్తకాన్ని ఆవిష్కరించారు.మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఫరూక్‌నగర్‌లో ఉర్దూ భాషా అభ్యసన కార్యక్రమం ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొంటూ, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆలియా సుల్తానా మాట్లాడుతూ... తన సహకారంతో వెయ్యి మందికి ఉర్దూ భాష నేర్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఉర్దూ భాషను ప్రతి ఇంటికీ చేరవేసి మహిళల్లో భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, తమ పిల్లల భవిష్యత్తు కోసం విద్యకు ప్రాధాన్యత ఇస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ న్యాయవాది సబియా సుల్తానా, మెప్మా సిబ్బంది ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి: కొలన్ సుభాష్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబరు 24 (ప్రభాత ఉదయం)**

మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు గా తమ పేరును నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి కోరారు. హైదర్ గూడ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. పట్టభద్రులైన వారిని కలసి తప్పనిసరిగా వారు ఓటరుగా నమోదు చేసుకునేటట్లు చూడాలన్నారు. అందుకోసం ఏఏ పత్రాలు అవసరమో తెలియజేసి సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జాలిగం చిత్తారి, పి జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, శీలం తిరుపతిరెడ్డి, నోముల రాము యాదవ్, బంగి శ్రీనివాస్, ముఖేశ్, లక్ష్మణ్, నారాయణస్వామి, శ్రీవర్ధన్ రెడ్డి , వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలే వృత్తిగా.. మోసాలే పెట్టుబడిగా!

**పోలీసు అధికారినంటూ కిడ్నాప్‌లు, దోపిడీలు.. 14 కేసుల్లో నిందితుడు**

**గతంలో రెండుసార్లు పీడీ చట్టం ప్రయోగించినా మారని తీరు.. మళ్లీ కటకటాల్లోకి!**

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 24,(ప్రభాత ఉదయం)**

సులభంగా డబ్బు సంపాదించాలి.. విలాసవంతమైన జీవితం గడపాలి.. ఇందుకోసం నేరాలనే వృత్తిగా ఎంచుకున్నాడో వ్యక్తి. పోలీసు అధికారినంటూ ప్రజలను భయపెట్టడం.. కేసుల నుంచి తప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేయడం.. తుపాకులతో బెదిరించి కిడ్నాప్‌లు, దోపిడీలకు పాల్పడటం.. ఇలా వరుస నేరాలకు పాల్పడుతున్న నాగరాజు రఘు వర్మపై సైబరాబాద్ పోలీసులు మరోసారి పీడీ చట్టాన్ని ప్రయోగించారు. గతంలో రెండుసార్లు ఇదే చట్టం కింద చర్యలు తీసుకున్నప్పటికీ, విడుదలైన తర్వాత మళ్లీ నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అతడిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు.



నిందితుడు నాగరాజు రఘు వర్మ

**పోలీసు అధికారినంటూ మోసాలు..**

ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలానికి చెందిన నాగరాజు రఘు వర్మ అలియాస్ వంశీ, తొలుత హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేసినట్లు పోలీసుల వివరాలు వెల్లడించారు. అనంతరం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేరాల బాట పట్టినట్లు పేర్కొన్నాయి. పోలీసు అధికారిగా నటిస్తూ బాధితులపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని భయపెట్టి, చట్టపరమైన చర్యల నుంచి తప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేసేవాడని తెలిపాయి. అంతేకాకుండా వ్యక్తులను కిడ్నాప్ చేసి, తుపాకులతో బెదిరించి నగదు దోచుకున్నట్లు వెల్లడించాయి. 2017 నుంచి 2026 మధ్య మోసం, కిడ్నాప్, దోపిడీ, బలవంతపు వసూళ్లు, నేరపూరిత బెదిరింపులు, ఆయుధ చట్టం కింద నమోదైన మొత్తం 14 కేసుల్లో అతడు నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2021, 2024 సంవత్సరాల్లోనూ అతడిపై పీడీ చట్టం ప్రయోగించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ జైలు నుంచి విడుదలైన అనంతరం తన పంథాను మార్చుకోకుండా, పోలీసు అధికారినంటూ కిడ్నాప్‌లు, బలవంతపు వసూళ్లు, దోపిడీలకు సంబంధించిన మరో నాలుగు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వెల్లడించారు.

**మూడోసారి పీడీ చట్టం ప్రయోగం.**

తాజాగా నమోదైన కేసుల్లో జగద్గిరిగుట్ట పోలీసులు అతడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. గతంలో తీసుకున్న నివారణ చర్యలు కూడా అతడి నేర కార్యకలాపాలను అడ్డుకోలేకపోవడంతో, భవిష్యత్తులో మరిన్ని నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మరోసారి పీడీ చట్టం ప్రయోగించారు. అతడిని గూండాగా పరిగణించి చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. వరుస నేరాలకు పాల్పడుతూ ప్రజల భద్రతకు ముప్పుగా మారే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల తాజా చర్య స్పష్టం చేస్తోంది. గతంలో రెండుసార్లు పీడీ చట్టం ప్రయోగించిన వ్యక్తిపై మూడోసారి అదే చట్టం ప్రయోగించడం ఈ కేసులో గమనార్హం.



బీ ఆర్ ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కే టీ ఆర్ ను కలసిన రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పి అర్చన జయ ప్రకాష్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి : కేటీఆర్

**బుద్వేల్, అక్టోబరు 24 (ప్రభాత ఉదయం)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సూచించారు. దసరా పండుగ సందర్భంగా తనను కలవడానికి వచ్చిన రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాశ్ తో ఆయన మాట్లాడుతూ, డిగ్రీ పాసయిన ప్రతి ఒక్కరు తమ పేర్లు పటభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదు చేసుకునేలా చూడాలన్నారు. అందుకోసం పార్టీ నాయకులు వారికి సహకారం అందజేయాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతు, ప్రజలను చైతన్యం చేస్తు బీఆర్ఎస్ అభ్యర్థి గెలువు కోసం కృషి చేయాలన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్ష

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పాండు

### నిబంధనల అమలుపై నిశిత పరిశీలన

**పటాన్ చెరు, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం):**





తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టుల భర్తీకి శనివారం నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిఆర్టి) ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పాండు తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి, అభ్యర్థుల హాజరు, బయోమెట్రిక్ హాజరు నమోదు, సీసీ కెమెరాల పనితీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించే అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి అనుమతించడం, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్లోకి అనుమతించకుండా చర్యలు తీసుకోవడంపై ఆరా తీశారు. అభ్యర్థులకు తాగునీరు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ, పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని నిర్వాహకులకు సూచించారు. పరీక్ష సమయం పూర్తయ్యే వరకు నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించగా, మొత్తం 150 మంది అభ్యర్థులకు గాను 89 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం)::**




పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ధరూర్ ఎస్ఐ తారక తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారంధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్చర్ల గ్రామశివారులో పలువురు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మేరకు ధరూర్ పోలీసులు దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.72,830 నగదు, 2 మొబైల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలను సీజ్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గువ్వలదిన్నెలో ఉపాధి హామీ అక్రమాలపై విచారణ

### ఫీల్డ్ అసిస్టెంట్‌కు మెమో జారీ

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం):**

కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో ఉపాధి హామీ (వీబీజీ రామ్) పథకం ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్నపై గ్రామస్తులు చేసిన అక్రమాల ఆరోపణలపై శనివారం అధికారులు స్పందించి విచారణ చేపట్టారు.ఉపాధి హామీ కూలీలకు సంబంధించి కొత్త జాబ్ కార్డుల మంజూరు కోసం ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు ఇటీవల ఎంపీడీఓ రమణరావుకు ఫిర్యాదు చేశారు. అలాగే ఫారంఫండ్ లలో జేసీబీతో తవ్వించారని, రైతు అనుమతులు లేకుండా హార్టికల్చర్ పనులు చేయించాడని ఆరోపించారు.గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శనివారం ఎంపీడీఓ రమణరావు,



ఎంపీఓ రామన్ గౌడ్ గువ్వలదిన్నె గ్రామానికి స్వయంగా వెళ్లి సమగ్ర విచారణ నిర్వహించారు. అలాగే టీఏ, ఏపీఓలపై ఆరాతీశారు. ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాల వెనుక వారి పాత్ర ఏమైన ఉందా అనే కోణంలో కూలీలను అడిగి తెలుసుకున్నారు.బాధితుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం, విచారణ ప్రాథమిక నివేదిక ఆధారంగా అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్నకు మెమో జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.




## మెమోలు సరే చర్యలేవి

### ఉపాధి పనుల్లో భారీగా అవినీతి

### ఉద్యోగులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కు

### చేయని పనులు చేసినట్టు చూపించి బిల్లులు

### అడ్డగోలుగా పేమెంట్లు.. నిబంధనలకు తూట్లు

### ఉపాధి పథకంలో భారీ అక్రమాలు

### చక్రం తిప్పుతున్న ఏపీఓ, టీఏ,ఫీల్డ్ అసిస్టెంట్ లు

ఉపాధి హామీ పథకంలో అక్రమాలను నిరోధించేందుకు ప్రవేశపెట్టిన టెక్నాలజీ అక్రమార్కులకు వరంగా మారింది. దొంగ మస్తర్లు ద్వారా పథకం అసలు ఉద్దేశాలకు గండి కొడుతున్నారు. ఏప్రిల్ 1 నుంచి కొత్తగా ప్రవేశపెట్టిన కూలీల ముఖ ఆధారిత హాజరు విధానాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గడిచిన రెండు నెలల్లో పలు చోట్ల చోటుచేసుకున్న అక్రమాలను చూసి అధికారులు సైతం అవాక్కయ్యారు. కేటిదొడ్డి మండలంలో 2026-27ఆర్థిక సంవత్సరంలో ప్లాంటేషన్ పనులు, రోడ్ల నిర్మాణం, నీటి కుంటల నిర్మాణం, పశువుల పాక నిర్మాణం తదితర పనుల్లో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా కూలీల సంతకాలు లేకుండా వేతనాల చెల్లింపు, పనుల కొలతల్లో తేడాలు భారీగా బయటపడ్డాయి. నిబంధనలకు తూట్లు పొడిచి అడ్డగోలుగా చెల్లింపులు జరిపారు.కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామ పంచాయతీలో కూలీలకు పని కల్పించడానికి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ ఒక్కో కూలీ నుంచి వారానికి రూ.200 వసూలు చేసినట్లు ఆరోపిస్తూ గ్రామస్తులు ఎంపీడిఓకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం కలకలం రేపింది. కేటిదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె పంచాయితీలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాలపై, అధికారులు గ్రామానికి వచ్చి విచారణ నిర్వహించారు. విచారణ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్, ఫామ్ ఫండ్స్ లను పరిశీలించారు. మూడు, నాలుగు ఉపాధి కూలీల గ్రూపులు 4 - 5 వారాలు పనులు చేయకుండా ఫోటోలు, వీడియోలు తీసి కూలీల పేర్లపై తప్పుడు హాజరులు నమోదు చేసి సుమారు 1.80 లక్షలు వేతన నిధులు మంజూరు చేయించారని, కొందరు వ్యక్తులు పేర్లను ఉపాధి పనులు చేసినట్లుగా చూపి ఫోటోలు, వీడియోలతో నకిలీ హాజరు నమోదు చేసి వారి ఖాతాల్లో వేతనాలు జమ చేసినట్లు తెలిసింది. పనులు చేయకుండా ఫోటోలు, వీడియోలు తీసి తప్పుడు హాజరులు నమోదు చేసి,వేతనాలు పొందిన విషయాన్ని కూలీలే స్వయంగా విచారణకు వచ్చిన అధికారులకు చెప్పడంతో, ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన సిబ్బందిపై కేవలం మెమోలు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, స్వాహా చేసిన ప్రభుత్వ నిధులను మాత్రం పూర్తిగా రికవరీ చేయడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి. విచారణలో అక్రమాలు నిజమని తేలినా, బాధ్యుల నుంచి నష్టపరిహారం రాబట్టడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన స్థానిక మేట్లు,టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు లేదా కింది స్థాయి సిబ్బందికి రాజకీయ నాయకుల అండదండలు ఉండటం అక్రమంగా పొందిన సొత్తును రికవరీ చేయడానికి అధికారులు వెనకడుగు వేస్తున్నారని విమర్శలు లేకపోలేదు.




## పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం):**

ధరూర్ మండలం జాంపల్లి ఎంపీపీఎస్ స్కూల్ లో శనివారం విద్యార్థులకు హెచ్ఎం రేవతి స్కూల్ యూనిఫార్మ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రెండవ జతల స్కూల్ యూనిఫామ్ లు అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు బట్టలు పంపిణీ చేస్తూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భారం కాకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు.. పట్టించుకోని అధికారులు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం):**

ధరూర్ మండలం వామన్ పల్లి గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కావడం వల గత పది రోజుల నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. ఊరు మధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్నా కూడా మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ సర్పంచ్ పర్ణికా రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై గత 10 రోజులుగా మిషన్ భగీరథ లైన్‌మెన్‌కు సమాచారం అందిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమని సర్పంచ్ ఆరోపించారు. మిషన్ భగీరథ అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వాపోయారు. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీటి కష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని, నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన మిషన్ భగీరథ అధికారులు పైప్ లైన్ ను మరమ్మతులు చేయించి, లీకేజీలు నివారించారు.



సమావేశం లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్..

## పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### గడువు మరో 10 రోజులే. యుద్ధప్రాతిపదికన నమోదు చేయించాలి

### శేరిలింగంపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో రవికుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి పిలుపు

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 24, (ప్రభాత ఉదయం)**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లిలోని మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు గడువు ముగియడానికి మరో 10 రోజులు మాత్రమే మిగిలి ఉందని, కార్యకర్తలు యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగి అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ప్రత్యేక సహాయక బృందాలు ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రత్యేక సహాయక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ బృందాలు పట్టభద్రులకు అన్ని విధాలా సహకరిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తాయని స్పష్టం చేశారు. విద్యావంతులు, పట్టభద్రుల సమస్యలపై బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉండి పోరాడుతోందని గుర్తుచేశారు. గడువు సమీపిస్తున్నందున కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పట్టభద్రులను గుర్తించి దరఖాస్తులు పూర్తి చేయించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ప్రతి డివిజన్, బూత్ స్థాయి నాయకులకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్మీకి బోయల ఎస్టీ సాధన ర్యాలీ, సంకల్ప సభతో దద్దరిల్లిన గద్వాల



దేవదుర్గ ఎమ్మెల్యే కర్రెమ్మ



వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప



బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు



బైక్ ర్యాలీ

### గద్వాలలో వాల్మీకి జెండా ఎగరాలి: ప్రధాన నాయకుల పిలుపు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం):**

గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్‌లో శనివారం నిర్వహించిన "వాల్మీకి ఎస్టీ సాధన సంకల్ప సభ" ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవదుర్గ ఎమ్మెల్యే కరెమ్మ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మరియు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, బాసు హనుమంతు నాయుడు పాల్గొని ప్రసంగించారు.సభకు ముందు జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు నుంచి వాల్మీకి భవన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కల్పించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.గత 70 ఏళ్లుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మనల్ని 1956 నుంచి బీసీలుగానే పరిగణించడం విచారకరమని నాయకులు పేర్కొన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం 2015 లో వేసిన చెల్లప్ప కమిషన్ నివేదిక ప్రకారం వాల్మీకి బోయలు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని వెల్లడైంది. దీని ఆధారంగా 2016, 2023లో అసెంబ్లీలో తీర్మానాలు చేసినా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని గుర్తుచేశారు. 1968లో ఎస్టీ జాబితాలో ఉన్న వాల్మీకులను 1977 జులై 27న కేవలం ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితం చేశారని, ఆ రోజు జరిగిన అన్యాయాన్ని వెంటనే సరిదిద్ది మైదాన ప్రాంత వాల్మీకి బోయలందరికీ ఎస్టీ హోదాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. "మా ఎస్టీ హక్కులు మాకు దక్కే వరకు పోరాటం ఆగదు" అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ వాల్మీకి సంఘాల నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు , గ్రామాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాగునీరు అందక 20 ఎకరాల వరి పంటకు నిప్పు పెట్టిన రైతు

## గద్వాల జిల్లా మాన్ దొడ్డిలో హృదయవిదారక ఘటన

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రభాత ఉదయం):**

ఆరుగాలం కష్టపడి పెంచిన పంట నీళ్లు లేక కళ్లముందే ఎండిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఒక రైతు తన 20 ఎకరాల వరి పంటకు స్వయంగా నిప్పు పెట్టి తగలబెట్టుకున్న హృదయవిదారక సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం మాన్ దొడ్డి గ్రామంలో చోటుచేసుకుంది.





**సంఘటన వివరాలు:**

మాన్ దొడ్డి గ్రామానికి చెందిన రైతు ఉప్పరి మోహన్ సాగర్ ఎంతో కష్టపడి, అప్పులు చేసి 20 ఎకరాల విస్తీర్ణంలో వరి పంటను సాగు చేశారు. అయితే, కర్ణాటక రాష్ట్రం నుండి రాజోలి బండ మళ్లింపు పథకానికి విడుదల కావాల్సిన సాగునీరు మధ్యలోనే నిలిచిపోవడంతో దిగువ ప్రాంతాల్లో ఉన్న పంటలకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది.

చేతికి రావాల్సిన పంట కళ్లముందే ఎండిపోతుండటంతో బాధితుడు అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించుకున్నా ఎలాంటి స్పందన లభించలేదు. పెట్టిన పెట్టుబడులు పూర్తిగా నష్టపోవడం, మరోవైపు ఎండిపోతున్న పంటను చూడలేక తీవ్ర మనస్తాపానికి గురైన రైతు ఉప్పరి మోహన్ సాగర్, ఆదివారం తన 20 ఎకరాల వరి చేనుకు నిప్పు పెట్టి బూడిద చేశారు.

**రైతు ఆవేదన:**

"రాత్రింబవళ్లు కష్టపడి పంట సాగు చేశాను. నీరు అందక పంట ఎండిపోతుంటే అధికారులను కాళ్లావేళ్లా పడ్డాం. ఎవరూ పట్టించుకోలేదు. అప్పులు తీర్చే మార్గం లేక,కళ్లముందే పచ్చని పంట ఎండిపోతుంటే చూడలేక భారమైన గుండెతో నా చేతులతోనే పంటను నిప్పు పెట్టి కాల్చేశాను" అని రైతు కన్నీటిపర్యంతమయ్యారు.




# ఆర్జీ-1 ఏరియా ఓసీపీ-5 రికార్డు స్థాయి బొగ్గు రవాణా.. ఒకే రోజులో 13,681 టన్నుల బొగ్గు డిస్పాచ్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్24(ప్రభాత ఉదయం):**

సింగరేణి కాలరీస్ సంస్థ, ఆర్జీ-1 ఏరియాలోని గోదావరిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్-5 (ఓసీపీ-5) బొగ్గు రవాణాలో సరికొత్త రికార్డును నెలకొల్పింది. శుక్రవారం ఒక రోజే 9,666 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యానికి గాను, ఏకంగా 13,681 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించింది. లక్ష్యానికి మించి బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించడం పట్ల ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డీ లలిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి కృషి చేసిన గని అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యూనియన్ ప్రతినిధులను, కాంట్రాక్ట్ ఉద్యోగులును ఆయన అభినందించారు.




## శ్రీ విఠల్ రుక్మిణి దేవాలయంలో పాల్కి సోహాళా ఉత్సవంలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్, బండి రమేష్

**కూకట్ పల్లి, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్‌లోని శ్రీ విఠల్ రుక్మిణి దేవాలయం లో శనివారం గ్యాన్ బా తుకారాం, జై జై రామ్ కృష్ణ హరి ఆహ్వానం మేరకు నిర్వహించిన పాల్కి సోహాళా ఉత్సవంలో ఏఐసిసి కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్,టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ సచిన్ సావంత్, బండి రమేష్ మాట్లాడుతూ భారతదేశం అనేక భాషలు, మతాలు, సంస్కృతులు కలిగిన దేశం. కానీ మనల్ని కలిపి ఉంచేది మన ఐక్యత, మన సోదరభావం. మానవత్వం తో మనమంతా ఒక్కటిగా నిలబడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య,, గోపిశెట్టి రాఘవేందర్, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు, తూము సంతోష్, కాలికోట శంకర్, రాజేష్ శంకర్ కుమార్ గౌడ్, నియోజకవర్గం మైనారిటీ చైర్మన్ ఎండీ చున్ను పాషా, కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, కాలికోట బాలరాజ్, శివ చౌదరి, తూము సచిన్, టీంకు కార్యకర్తలు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టభద్రుల ఓటరు నమోదే కాంగ్రెస్ విజయానికి తొలి అడుగు

### కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యం - పట్టభద్రులంతా ఓటరుగా నమోదు కావాలి

### కెపిహెచ్ బి టెంపుల్ బస్టాప్ లో ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, అక్టోబర్ 24 ప్ర(భాత ఉదయం)**

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకునేందుకు మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్ బి టెంపుల్ బస్టాప్ లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటును కీలకంగా భావించి ఆన్ లైన్ లో ఫాం-18 ద్వారా నమోదు చేయించాలన్నారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలవాలన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు కూడగట్టాలన్నారు. యువత కాంగ్రెస్ వైపు ఉన్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. విపక్షాలకు ఈ ఎన్నికల్లో చావు దెబ్బ తప్పదని, ప్రగతి నిరోధకులకు పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, సీనియర్ నాయకులు సంజీవరావు, దేశాల్, విట్టల్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, కొండల్ రెడ్డి, మేకల మైఖేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణి కుమార్, డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, శ్రీధర్ చారి, బాబురావు, దేవసహాయం రవి, నళినీ కాంత్, కొమ్ము బాబు, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, మొయిజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ బాబు,దుర్గాప్రసాద్, మహిళా నాయకురాళ్లు స్వాతి రెడ్డి, యమున, భాగ్య, దీప్తి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోనూ కాంగ్రెస్ ఖాతాలో వేస్తారా..?

### ప్రకృతి వైపరీత్యాలను రాజకీయాలకు ఆపాదిస్తారా

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత గాదె శివ ధ్వజం

### వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు స్పందించాలి

### మేడిగడ్డ కుంగిపోతే కాళేశ్వరంలో నీళ్లెలా నింపుతారు

### బిఆర్ఎస్ నేతల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)



తమ హయాంలో చేసిన చారిత్రక తప్పులను కప్పిపుచ్చుకుంటూ, ప్రకృతి సహజంగా తీసుకొచ్చే వాతావరణ మార్పులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదించడం బీఆర్ఎస్ నేతల అజ్ఞానానికి నిదర్శనమని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాదె శివ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యక్తం చేసిన ఆవేదన, చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

**వరి వేస్తే ఉరి అన్నది ఎవరు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం దండగ అన్నట్లుగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి అని రైతులను భయభ్రాంతులకు గురిచేసిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేటి పరిస్థితులపై ముందుగా స్పందించాలని శివ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ ఆర్థిక నష్టంలోకి నెట్టిందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన విషయం ప్రపంచమంతటికీ తెలుసని, బ్యారేజీ భద్రతపై నిపుణుల నివేదికలు, సాంకేతిక పరిశీలనల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. భద్రతపై కనీస స్పష్టత లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపాలని బిఆర్ఎస్ నాయకులు కోరడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

ప్రకృతి పరిణామాలకు రాజకీయ రంగు పూస్తారా?సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల ఏర్పడే ఎల్‌నినో ప్రభావానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని శివ ఎద్దేవా చేశారు. తుఫాన్లు, కరువు కాటకాలు, అతివృష్టి, అనావృష్టి వంటివి ప్రకృతి సహజంగా సృష్టించే పరిణామాలని చిన్నప్పటి నుంచే పుస్తకాల్లో చదువుకుంటున్నామని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల వల్ల సంభవించే ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవాలను అర్థం చేసుకోకుండా ప్రకృతి పరిణామాలను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని హితవు పలికారు.

**కాంగ్రెస్ లక్ష్యం ప్రజాపాలనే**

ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సమయంలో రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజలకు అండగా నిలవాలని, రైతులను ఆదుకుంటూ బాధితులకు సహాయం అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి తప్ప, ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తూ అంకితభావంతో ముందుకు సాగుతోందని గాదె శివ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



## దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 24 (ప్రభాత ఉదయం)**

విజయదశమి పండుగను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కొమ్ము బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు నింపాలని వారు ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. పండుగ వాతావరణంలో నాయకుల మధ్య జరిగిన ఈ ఆత్మీయ కలయిక సంతోషాన్ని నింపింది.



## గైర్హాజరు దాచేస్తూ.. సరుకులు దోచేస్తూ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్24(ప్రభాత ఉదయం):**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పేదవర్గాలకు ఆశ్రమవిద్య అం దిం చాలనే సం కల్పం తో ప్రభుత్వం గురుకులాలు ఏర్పా టు చేసిం ది. ఆయావిద్యా లయాలు అవినీతి, వివాదాస్ప ద కేంద్రాలుగా మారాయి. సరైన పర్య వేక్షణ,జవాబుదారీతనం లేకపోవడం తో ఇష్టానుసారం గా నడుస్తున్నా యనే ఆరోపణలువెల్లువెత్తుతున్నా యి. పలు గురుకులాల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు ఇష్టారాజ్యం గావ్య వహరిస్తున్నా రు. గైర్హాజరు అయిన విద్యా ర్థుల పేరు మీద వచ్చే సరకులకుసం బంధించి రూ.లక్షలు కొల్లగొడుతున్నా రనే విమర్శలు వస్తున్నా యి. తాజాగాకరీం నగర్లోని ఓ గురుకులాల ప్రిన్సిపల్ సస్పెండ్ కాగా మరొకరిపై పోలీసు కేసు నమోదైంది.హాజరంతా గందరగోళంవారి భద్రత, ఆరోగ్యం , మెనూ ప్రకారం భోజనం , నాణ్య మైన విద్య అం దిం చాలనేఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య త ఇచ్చి నిధులు వెచ్చిస్తుం ది.విద్యా ర్థులు గురుకులాల్లో ఉండి చదువుకోవాలి. బాలికల గురుకుల పాఠశాలలయాజమాన్యం మరిం త జాగ్రత్తగా వ్య వహరిం చాలి.సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీగా ఉన్న రేకుర్తిలోని గురుకుల పాఠశాలను సెప్టెం బరు22న కలెక్టర్ చిత్రామిశ్రా ఆకస్మికం గా తనిఖీ చేశారు. కొం దరు విద్యా ర్థులువసతిగృ హం లో ఉంటున్న ట్లు రికార్డులు చూపిస్తుండగా గురుకులాల నిబంధనలకువిరుద్ధంగా ఇంటి నుంచి వచ్చి డేస్క లర్ మాదిరి చదువుకొని వెళ్తున్నారు. ఈవిషయం కలెక్టర్ తనిఖీలో గుర్తించి ప్రిన్సిపాల్ పై తీవ్ర ఆగ్రహంవ్యక్తంచేశారని,జిల్లా మైనార్టీ ఉన్న తాధికారులు, శాఖ విజిలెన్స్ అధికారులు చూసీచూడనట్లువ్య వహరిస్తున్నా రని తీవ్ర అసం తృ ప్తి వ్య క్తం చేసినట్లు ఆ గురుకులవర్గాలుపేర్కొ న్నాయి. రిజిస్టర్లో నిర్వ హిస్తూ వివరాలు సరిగా నమోదు చేయకపోవడాన్నిగుర్తిం చారు. అలాగే హాస్టల్ పరిసరాల్లో పారిశుద్ధ్యం సరిగా లేక విద్యా ర్థినులువిష జ్వ రాలబారిన పడుతున్నా రని, అక్క డ మురుగుతోపాటు వర్షపు నీరునిలుస్తుం డటం తో డ్రైనేజీ సమస్య లు ఉన్నట్లుగుర్తించడంగమనార్హం .కరీంనగర్ సాలెనగర్ సమీపం లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాలబాలుర వసతిగహం -2లో 140 మం దికి 70-80 మాత్రమే ఉంటారనిసమాచారం .వసతిగృహం పక్క న మురుగు నీరునిలిచిఉంది. దాదాపు అన్నివసతిగృ హంలో గైర్హాజరునుదాచేస్తూ హాజరు లెక్కల్లో రాస్తున్నారనేఆరోపణలున్నాయి. ఆయాశాఖఉన్న తాధికారుల పర్య వేక్షణ లేకపోవడం తోవసతిగృ హం వార్డెన్లు ఇష్టానుసారం గా వ్య వహరిస్తున్నా రనే ఆరోపణలుఉన్నా యి.

## వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులంతో అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్24(ప్రభాత ఉదయం):**




భారతీయ విద్యా వ్యవస్థ అకాడమిక్స్ పరంగా ప్రపంచంలో అగ్రగామిగా ఉన్నప్పటికీ, నైపుణ్య (స్కిల్) ఆధారిత విద్యలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. విజయదశమి సందర్భంగా ఆయన ఆస్ట్రేలియా పర్యటన విశేషాలను మీడియాకు వెల్లడించారు. అక్టోబర్ 17 నుంచి 22 వరకు పశ్చిమ ఆస్ట్రేలియాలో పర్యటించి, పలు యూనివర్సిటీలు, పాఠశాలలను సందర్శించినట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 12 మంది ఎడ్యుకేషన్ లీడర్లతో కలిసి అక్కడి విద్యా విధానం, కరిక్యులం, ఉపాధి అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు.ఒకేషనల్, టెక్నికల్ విద్యపై దృష్టి అవసరమన రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూనియర్ కళాశాలను పాఠశాల స్థాయిలో విలీనం చేసే అంశంపై స్పష్టతనిచ్చిన నేపథ్యంలో, ఈ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే 8వ తరగతి నుంచే విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులు (బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, అగ్రికల్చర్ సైన్స్, స్పోర్ట్స్) ఎంచుకునే స్వేచ్ఛ ఉందని వివరించారు. మైనర్ పిల్లల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని అక్కడ చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారని చెప్పారు.తల్లిదండ్రుల ఆసక్తికి అనుగుణంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో త్వరలో వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులంతో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు నరేందర్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ప్రభుత్వ ఆమోద ప్రక్రియ తుది దశకు చేరిందని, రాబోయే విద్యా సంవత్సరంలో నర్సరీ నుంచి రెండో తరగతి వరకు ఈ కరిక్యులంతో తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ఐఐటీ, మెడిసిన్‌తో పాటు క్లాట్, సీఏ, అగ్రికల్చర్, స్పోర్ట్స్ తదితర రంగాల వైపు కూడా పిల్లలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ బోర్డులు, లేబరేటరీలను మరింత ఆధునీకరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608